**తపస్య సంవత్సరము** **22.01.2015**

# నష్టోమోహా స్మృతిర్లబ్ధ - 4

**1. స్వమానము** – నేను బ్రహ్మాబాబా సమానంగా **సంపన్న మరియు సంపూర్ణ** ఫరిశ్తాను.

– నా తండ్రివలె నా వద్ద కూడా సర్వ ఖజానాలు ఉన్నాయి... జ్ఞానము, గుణాలు మరియు శక్తుల ఖజానా, సమయము, శ్వాస మరియు సంకల్పాల ఖజానా... నేను సర్వ ఖజానాలతో సంపన్నంగా ఉన్నాను... నేను ప్రపంచంలో అందిరకన్నా అధిక ధనవంతుడిని... అందరికంటే ఎక్కువ అదృష్టవంతుడిని... బ్రహ్మాబాబా సమానంగా **సంపన్న మరియు సంపూర్ణ** ఫరిశ్తాను...

**2. యోగాభ్యాసం** –

**అ.** నేను ఫరిశ్తాను... నాపై శివబాబా కిరణాలు పడ్తున్నాయి... నేను ఎవరిని చూసినా వారి పైకి కూడా శివబాబా కిరణాలు వెళ్తున్నాయి... వారు కూడా ఫరిశ్తాగా అవుతూ ఉన్నారు...

**ఆ.** నా సంపూర్ణ ఫరిశ్తా స్వరూపము నా ఎదురుగా నిల్చుని ఉంది... నేను దానిని కన్నార్పకుండా చూస్తూ ఉన్నాను... అది నడుచుకుంటూ నా దగ్గరకు వచ్చి నాలో కలిసిపోయింది...

**ఇ.** నా ఫరిశ్తా స్వరూపము నా శిరస్సుపై నిల్చుని ఉంది... దానినుండి నలువైపులకు లైట్–మైట్ కిరణాలు వ్యాపిస్తున్నాయి...

**3. ధారణ - నిరాకారి, నిర్వికారి మరియు నిరహంకారి**

– ఏకాంతంలో కూర్చుని బ్రహ్మాబాబా చెప్పిన అంతిమ మూడు వరదానాలను(నిరాకారి, నిర్వికారి మరియు నిరహంకారి)పై లోతుగా చింతన చెయ్యండి... ఎంతగా వీటి స్వరూపంగా నేను అయ్యాను, ఇంకెంత అవ్వాలి? పూర్తిగా అవ్వడానికి ఏమి చెయ్యాలి?? అని స్వయాన్ని పరిశీలించుకోండి. ఎందుకంటే ఈ ధారణలే మనల్ని సంపన్నంగా మరియు సంపూర్ణంగా చేస్తాయి.

**4. చింతన** -

– ఏ ఏ ఖజానాలలో మనం సంపన్నులుగా అవ్వాలి?
– ఈ ఖజానాలలో సంపన్నంగా అవ్వాలంటే ఏమి చెయ్యాలి?
– నేను ఇప్పటివరకు ఏ ఖజానాలలో సంపన్నంగా అయ్యాను? ఏ ఏ ఖజానాలలో సంపన్నంగా అవ్వాలి?
– తమ 'సంపన్న, సంపూర్ణ ఫరిశ్తా స్వరూపము' యొక్క ముఖచిత్రాన్ని తయారు చెయ్యండి.

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకులారా! రండి, మనమందరమూ బ్రాహ్మణ పరివారంలో సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యే అలను వ్యాప్తి చేద్దాము. కోరికలు, తృష్ణలపై వైరాగ్యాన్ని ధారణ చేసుకుని శ్రేష్ఠమైన యోగి జీవిత ప్రకాశాన్ని నలువైపులకూ వ్యాప్తి చేద్దాము. మన సంపన్న మరియు సంపూర్ణ అవస్థయే సమయాన్ని సమీపానికి తీసుకువస్తుంది మరియు అందరి మనసులలోని అంధకారాన్ని దూరం చేస్తుంది. ఈ రేస్‌లో ఎవరు ముందుంటే వారే శ్రేష్ఠ భాగ్యానికి అధికారులుగా అవుతారు మరియు మహత్తరమైన ఈ పరమాత్మ కార్యంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తారు.